
# కాంగ్రెస్ బూటకపు హామీలు నమ్మితే కష్టాలే..

- ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్
- రామన్నపేట, చిట్యాల మండలాల్లో బీఆర్ఎస్ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్యతో కలిసి ఎన్నికల ప్రచారం



చిట్యాల: దివ్యాంగుడిని ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, పక్కన గుత్తా అమిత్‌రెడ్డి

రామన్నపేట, నవంబర్18: కాంగ్రెస్ బూటకపు హామీలను నమ్మితే ప్రజలకు కష్టాలు తప్పవని ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు. మండలంలోని నీర్నెంముల, శోభనాద్రిపురం గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ నకిరేకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. సేవకుడిగా పని చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు రోజురోజుకు ప్రజా ఆదరణ పెరుగుతుందని, సర్వేలన్నీ బీఆర్ఎస్‌కే అనుకూలంగా వస్తున్నాయని తెలిపారు. అహంకారంతో కించపరిచే విధంగా మాట్లాడుతున్న రాజగోపాల్‌రెడ్డికి, వేముల వీరేశానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రైతులు నానా కష్టాలు పడ్డారని, కరెంట్ లేక పంటలకు నీరందించలేక నష్ట పోయారన్నారు. పోరాడి సాధించుకున్న రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేని నాయకులు విషప్రచారం చేస్తున్నారని ప్రజలు వారి మాటలను నమ్మే స్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ 60 ఏండ్ల పాలనలో ఏం చేసిందని ప్రజ లు ఆలోచన చేయాలన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతు బంధు పథకం అమలు కాదని, 24 గంటల కరెంటు కాస్తా 3 గంటలు అవుతుందన్నారు. కార్యక్రమంలో గోట్ అండ్ షిప్ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్, బీఆర్ఎస్ ఉద్యమ నాయకుడు చెరుకు సుధాకర్‌గౌడ్, ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, మండల ప్రధాన కార్యదర్శి పోశబోయిన మల్లేశం, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, సర్పంచులు ముత్యాల సుజాత రవి, కాల్యయామినీ శ్రవణ్‌కుమార్, ఉపసర్పంచులు చల్ల అనితా సత్యప్రకాశ్, ముక్కాంముల నరేందర్, గ్రామశాఖ అధ్యక్షుడు బొల్లం సతీశ్, గంగుల రాఘవరెడ్డి, ముక్కాంముల దుర్గ య్యా, ఆవుల నరేందర్, ముక్కాంముల సత్తయ్య, సునీతాశివకుమార్, శ్రీధర్, శివప్రసాద్, కంచి నర్సింహ, సోమయ్య, చిన్నపాక రమేశ్, శేఖర్‌రెడ్డి, సత్తయ్య పాల్గొన్నారు.

### కండ్ల ముందున్న అభివృద్ధిని చూసి ఓటేయండి

చిట్యాల, నవంబర్ 18 : నియోజకవర్గ ప్రజలందరూ కళ్ల ముందు జరిగిన అభివృద్ధిని చూసి ఓటేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కోరారు. చిట్యాల పట్టణంలోని 2,8,9,10వ వార్డుల్లో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ తిరుగుతూ నియోజకవర్గంలో, చిట్యాల మున్సిపాలిటీలో తాను చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. కళ్ల ముందు కనిపిస్తున్న అభివృద్ధిని, ఇంట్లోకి వస్తున్న సంక్షేమాన్ని చూసి ఓటు వేయాలని కోరారు. తప్పుడు వాగ్దానాలతో అమలు సాధ్యం కాని హామీలతో వచ్చే అవకాశవాద వ్యక్తులను నమ్మి మోసపోవద్దని వివరించారు. నిత్యం ప్రజల మధ్యనే ఉండే తనకు మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లు ఎమ్మెల్యేగా ఉండి కనీసం కార్యకర్తలను కూడ గుర్తు పట్టని, ఏనాడు నియోజకవర్గ అభివృద్ధి కోసం పనిచేయని వ్యక్తిని గెలిపిస్తే నియోజకవర్గంలో అభివృద్ధి ఆగిపోతుందని అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపిస్తే అభివృద్ధి, సంక్షేమం మరింత పరుగులు తీస్తాయని చిరుమర్తి అన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గుత్తా అమిత్‌రెడ్డి మాట్లాడుతూ సౌమ్యుడు, ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండే చిరుమర్తిని గెలిపిస్తే సమస్యల పరిష్కారం సులభమవుతుందని అన్నారు. మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి సహకారంతో ఎన్నో నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశాడని వివరించారు. ఇలాంటి వారిని గెలిపిస్తేనే మళ్లీ మరిన్ని నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తాడని అన్నారు.

### ఎమ్మెల్యేకు ఘన స్వాగతం

తమ ఇంటి వద్దకు ఓటు అభ్యర్థించడానికి వచ్చిన ఎమ్మెల్యే చిరుమర్తికి మహిళలు బొట్టు పెట్టి, మంగళహారతులిచ్చి స్వాగతం పలికారు. శాలువాలతో సన్మానం చేసి గెలుపు నీదేనంటూ ఆశీర్వదించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, మార్కెట్ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్లు శేపూరి రవీందర్, బెల్లి సత్తయ్య, సిలివేరు మౌనికాశేఖర్, కోఆప్షన్ సభ్యుడు జడల ఆదిమల్లయ్య, నాయకులు కర్నాటి ఉప్పల్‌రెడ్డి, జగిని భిక్షంరెడ్డి, గోధుమగడ్డ జలంధర్‌రెడ్డి, పల్లపు బుద్ధుడు, దాసరి నర్సింహ, గౌస్, కోనేటి యల్లయ్య, గుండెబోయిన సైదులు, ర ంగా వెంకటేశ్వర్లు, జయారపు శివప్రసాద్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిక

చిట్యాల :చిట్యాల మున్సిపాలిటీలోని 9 వార్డుకు చెందిన దాదాపు 100 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో శనివారం బీఆర్ఎస్‌లో చేరారు.వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్‌లో పనిచేసే కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు.

నార్కట్‌పల్లి : మండలంలోని నెమ్మాని గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి 100 మంది ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో గంట్ల యాదగిరి రెడ్డి, జాల మారయ్య యాదవ్, నామిరెడ్డి సంతోష్ రెడ్డి, బుర్రి యల్లేశ్, బుర్రి వంశీ, ప్రవీణ్, రాకేశ్, శంకర్ రెడ్డి, రమేశ్, అరుణ్, లక్ష్మయ్య, కుమార్, భిక్షమయ్య, లింగయ్య, సరిత, యాదయ్య, శ్రీశైలం ఉన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి, సర్పంచ్ గంట్ల నర్సిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.



నార్కట్‌పల్లి :కాంగ్రెస్, బీజేపీ శ్రేణులకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న చిరుమర్తి లింగయ్య

# కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

- బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు పరమేశ్



మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎస్సీసెల్ మండలాధ్యక్షుడు పరమేశ్

నార్కట్‌పల్లి నవంబర్ 18: నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యపై కాంగ్రెస్ నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు అల్లె పరమేశ్ డిమాండ్ చేశారు మండలకేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. క్షమాపణ చెప్పకుంటే రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గంలో ఎక్కడా తిరిగినా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఆయన చింత సుధాకర్, మహేశ్వరం కృష్ణయ్య, చింత ప్రవీణ్, చింత సైదులు, కేతారపు గోవర్ధన్, పల్లె సారయ్య, బుర్రి ఎల్లేశ్, చిరుమర్తి సాయికుమార్, కిరణ్ ఉన్నారు.



ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్‌తో బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు

# సీఎం కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షం

- ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్
- వల్లాలకు చెందిన 10 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక

శాలిగౌరారం, నవంబర్ 18: సీఎం కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షం ఉంటుందని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మండలంలోని వల్లాల గ్రామానికి చెందిన వివిధ పార్టీల నుంచి 10 కుటుంబాలు తిరుమలగిరిలోని ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ నివాసంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఆయన గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు కట్టా వెంకట్ రెడ్డి, భూపతి ఉపేందర్‌గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు సత్యనారాయణ పాల్గొన్నారు.

### నేడు శాలిగౌరారంలో ఎమ్మెల్యే గాదరి కిశోర్ ప్రచారం

శాలిగౌరారం : మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ప్రచారం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలోని అడ్లూర్, జాలోనిగూడెం, తిరుమలరాయినిగూడెం గ్రామాల్లో ప్రచారం చేయనున్నట్లు చెప్పారు. మండలంలోని పార్టీ కార్యకర్తలు, నాయకులు విధిగా హాజరు కావాలని కోరారు.

## ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కు మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణులు మద్దతు



శాలిగౌరారం : తిరుమలరాయినిగూడెంలో కిశోర్‌కుమార్‌కు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

శాలిగౌరారం, నవంబర్ 18 : తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌కు మద్దతుగా మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తిరుమలరాయినిగూడెంలో పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గడప గడపకూ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు చామల మహేందర్‌రెడ్డి, గుజిలాల్ శేఖర్‌బాబు, సర్పంచ్ గౌర వీరయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు పడాల సత్తయ్య, పడాల అంతయ్య, సయ్యద్ యూసూబ్, వడ్లకొండ భిక్షం, వాడపెల్లి శంకర్, బండారు లింగయ్య, బొల్లెపల్లి సైదులు, మల్ల వీరయ్య, అంజయ్య, వాడపెల్లి సైదులు, కర్రె సైదులు, టేకుల నవీన్, రాజు, సత్యనారాయణ, రమేశ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలి



రామన్నపేటలో ఓటును అభ్యర్థిస్తున్న చెరుకు లక్ష్మి, బీఆర్ఎస్‌నాయకులు

రామన్నపేట, నవంబర్ 18 : నకిరేకల్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు, హంస ఫౌండేషన్ చైర్‌పర్సన్ చెరుకు లక్ష్మి అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కారుగుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు.నకిరేకల్ నియోజకవర్గంలో శాంతియుతంగా అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో ఉద్యమ నాయకుడు ఎస్‌కే చాంద్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పోతరాజు సాయికుమార్, ఉపసర్పంచ్ పొడిచేటి కిషన్, మిర్జా ఇనాయత్‌బేగ్, బెడిద లింగస్వామి,దండుగుల సమ్మయ్య, శివరాత్రిరాజు, దండిగ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.